


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 248 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శనివారం 05 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# రేవంత్..ఈ మౌనం, ఈ బిడియం ఎందుకో!

**అక్షరవిజేత తెలంగాణ :** ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆమె వ్యాఖ్యలపై తెలుగు సినీ పరిశ్రమే కాకుండా ఇతర భాషా నటులు సైతం తీవ్ర స్థాయిలో స్పందించారు. చిన్న, పెద్దా నటులు అనే తేడా లేకుండా కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు సొంత పార్టీ కాంగ్రెస్ నేతలు సైతం కొండా సురేఖపై అసహనం వ్యక్తం చేశారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు చేస్తున్నారు. ఒకవైపు నాగార్జున ఆమెపై నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఇంకోవైపు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సైతం కొండా సురేఖకు లీగల్ నోటీసులు ఇచ్చారు.
అయితే ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం అందరిలో ఆశ్చర్యంతోపాటు విస్మయం కలిగిస్తోంది. సాధారణంగా ఆయన దూకుడు కలిగిన నేత. కాంగ్రెస్ పార్టీలోకి ప్రవేశించిన స్వల్పకాలంలోనే తన వాగ్ధాటితో, దూకుడుతో ఏకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూకుడుకు చెక్ పెట్టగలిగిన ఏకైక నేతగా రేవంత్ పేరు తెచ్చుకున్నారు.

సాధారణంగా బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్.. ఇలా ఏ నేత అయినా విమర్శలు చేస్తే ఆ వెంటనే రేవంత్ రెడ్డి నుంచి కౌంటర్లు మొదలైపోతాయి. కానీ కొండా సురేఖ విషయంలో ఇంత రచ్చ రచ్చ అవుతున్నా రేవంత్ స్పందించకపోవడం హాట్ టాపిక్ గా మారింది. ఓవైపు స్వయంగా కాంగ్రెస్ పార్టీ నేతలే కొండా సురేఖ ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని చెబుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ స్పందించకపోవడం ఏంటో ఎవరికీ అర్థం కావడం లేదు.

పోనీ స్పందించకపోవడానికి తనకు సంబంధం లేదనడానికి వీలు లేదు. రేవంత్ ప్రభుత్వంలో కొండా సురేఖ ఒక మంత్రిగా ఉన్నారు. ఆమెకు మంత్రి పదవిని ఇచ్చింది రేవంత్ రెడ్డే. మరి వివాదం రోజురోజుకూ ముదిరిపాకాన పడుతున్నా దేశ స్థాయిలో ఆమె వ్యాఖ్యలు తీవ్ర వివాదం రేపినా రేవంత్ రెడ్డి స్పందన ఇంతవరకూ లేదు. ఆయనది వ్యూహాత్మక మౌనమా లేక యాదృచ్ఛిక మౌనమా అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఈ క్రమంలో సీఎం రేవంత్.. స్పందిస్తారా లేదా, స్పందిస్తే ఏం చెబుతారు? కొండా సురేఖను మందలిస్తారా? లేక మంత్రి పదవి నుంచి తప్పిస్తారా అనే చర్చ జరుగుతోంది. వివాదం మొదలై మూడు రోజులవుతున్నా ఇంతవరకు ఆయన స్పందించలేదు. ఇప్పటిదాకా దాని గురించి తెలియదన్నట్టే ఉన్నారు.

ఇప్పటికైనా సీఎం రేవంత్ జోక్యం చేసుకుని నష్టనివారణ చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## సేంద్రీయ ఉత్పత్తి వ్యవసాయం పెరిగింది

**-జీనుగుర్తి ఏకలవ ఫౌండేషన్ సందర్శించిన**

**-చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**అక్షర విజేత, తాండూర్** తాండూరు మండలం ప్రజలలో ఆరోగ్యా సృహ పెరిగాక సేంద్రియ ఉత్పత్తి లకు ఆదరణ పెరిగిందని. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మండలం జినుగుర్తి సమీపంలో ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ ను ఆయన సందర్శించారు.
ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జినుగుర్తి ఏకలవ్య ఫౌండేషన్ వంద ఎకరాల్లో సేంద్రియ వ్యవసాయంతో పాటు కళాశాల గురుకుల ఏకలవ్య ఫౌండేషన్ విద్యావంతులకు అభినందనీయ మన్నారు.ఏకలవ్య ఫౌండేషన్ ద్వారా రైతు సంఘాలు ఏర్పాటు చేసి సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడం మంచి పరిమాణం అన్నారు.
సేంద్రియ ఉత్పత్తి వినియోగంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు.
అనంతరం స్వచ్ఛమైన ఆవు నెయ్యి డబ్బులు బెల్లం పసుపు బిస్కెట్లు ఆవు మూత్రం గో రెక్క నుండి బియ్యంలను పరిశీలించి సేంద్రియ ఉత్పత్తులను ఎంపీ కొనుగోలు చేశారు. సాందీని గురుకుల సందర్శన ఏకలవ్య ఫౌండేషన్ తో ప్రారంభమైన సాందీని గురుకులంను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సందర్శించారు.
అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడారు ప్రస్తుతం ఈ ఏడాది 4వ తరగతి ప్రారంభం అని చెప్పారు.సి బి ఎస్ సీ సబ్జెక్టుతో 64 కళలు ఆధారంగా ఏమైనా నాలుగు వృత్తి విద్యా కోర్సులు నేర్పిస్తాం అని చెప్పారు. ఆత్మవిశ్వాసం ధైర్యం సాహసలను పెంపొందించడం భాగంలో యోగ ధనుర్విద్య మర్సల్ మర్షల్ ఆర్ట్స్ గుర్రపు స్వారీ శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నగరం మల్లేశం, మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా, నరేందర్ రెడ్డి సందీప్ కిరణ్ తదితరులు ఉన్నారు

## సిద్దిపేటలో సైన్స్ సెంటర్ ను ఏర్పాటు చేద్దాం



**అక్షర విజేత సిద్దిపేట** శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా సైన్స్ ఫోరం, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చర్చించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ సెంటర్ ఆవశ్యకత, సైన్స్ సెంటర్ ఏ విధంగా రూపొంది ంచాలి. సైన్స్ సెంటర్లో ఉండాల్సిన అంశాలు, వివిధ రకాల సలహాలు, సూచనలు చేశారు. సైన్స్ సెంటర్లో ఉండే ప్రాజెక్టు వర్కింగ్ మోడల్ గా ఉండాలని, సైన్సు సెంటర్ అనేది పాఠశాల స్థాయికి, కళాశాల స్థాయికి, సమాజం నుంచి వచ్చే ప్రతి పౌరులు నేర్చుకునే విధంగా సైన్స్ సెంటర్ ఉండాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల వారు సైన్స్ సెంటర్ ను సందర్శించే విధంగా ఉండాలని, చదువుకోని వారికిసైతం విషయ అవగాహన పెంపోందే విదంగా ఉండాలి. సైన్స్ సెంటర్ ను సందర్శిస్తే కొత్త శాస్త్రీయ విజ్ఞానాన్ని పొందే విధంగా ఉండాలని సూచించారు. అత్యాధునిక పద్ధతిలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలగలుపుకుని ఒక మాడల్ సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి అన్ని విధాల సహకారం ఉంటుందని తెలిపారు. దీనికోసం వివిధ ప్రాంతాలలో వివిద రకాల సైన్స్ మ్యూజియంలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఒక నివేదిక ప్రకారం మాడల్ వన్ సైన్స్ సెంటర్ తయారికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, భౌతిక శాస్త్రం ఫోరం, జీవశాస్త్ర ఫోరం, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు చల్లడంలో నిర్లక్ష్యం

**- కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి - విస్తరణలో కాంట్రాక్టర్ అలసత్వం. - దుమ్ముతో వాహనదారుల అవస్థలు.**

**అక్షరవిజేత, మానకొండూరు :** కరీం నగర్ వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డుపై దుమ్ము ధూళితో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మాన కొండూరు మండలం చెంజర్ల గ్రామ సమీపంలో కల్వర్టులు నిర్మించి తారు వెయ్యకుండా వదిలేయడంతో దుమ్ము ధూళి లేస్తూ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు ప్రయాణం సాగిస్తుండడంతో దుమ్ము లేవడంతో ద్విచక్ర వాహనదారుల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా ముందుగా ఉన్న బీటిని తొలగిస్తూ కంకర స్టోన్ డస్ట్ పోస్తూ రోలర్ తో తొక్కిస్తున్నారు. అయితే ముందుగా పోసిన మట్టి కంకర స్టోన్ పౌడర్ కారణంగా దుమ్ము ఎక్కువ మొత్తంలో లేస్తుంది.

**- రోడ్డుపై నీళ్లు చల్లుతూ ఉండాలి..**

పనులు చేసే సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుత్తేదారు తగిన చర్యలు తీసుకోవాలి. అదేమీ పట్టించుకోకుండా,



పనులు నామమాత్రంగానే చేపడుతు న్నారు. గుత్తేదారు ఎప్పటికప్పుడు మట్టి రోడ్డుపై కంకర స్టోన్ పౌడర్ వేసిన రోడ్డుపై నీళ్లు చల్లుతూ ఉండాలి కానీ, ఇవేమీ చేయడం లేదు. జాతీయ రహదారి విస్తరిస్తున్నందుకు సంతోషపడాలో లేక దుమ్ము దూళితో ఇంక ఎన్ని రోజులు ఇబ్బందులు పడాలో అర్థం కాక వాహనదారులు తలలు పట్టుకుం టున్నారు. రాకపోకలకు ఇబ్బందులకు కలవకుండా నిర్మాణాలు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ పర్యవేక్షించాల్సిన అధికారులు ఇవేమీ పట్టించుకోకపోవడంతో ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కల్వర్టుల నిర్మాణం వద్ద రోడ్డు ఇరుకుగా ఉంటుంది. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రయాణం నరకమే అధికారులు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తక్షణమే తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

# సమన్వయలోపం. . . కార్యకర్తలకు శాపం

- మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభలో ఎవరికి వారే పెత్తనం
- ఖాళీ కుర్చీల దర్శనం
-కనీసం తాగునీరు లేక మహిళలకు ఇబ్బందులు
-రోడ్లపైనే నిరీక్షణ
- జిల్లా అధ్యక్షుడు సమన్వయ లోపంతో విఫలమైన సన్మాన సభ
- సీనియర్ల మధ్య కొరవడిన ఐక్యత







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరణ తర్వాత సొంత జిల్లాలో జరిగిన సన్మాన సభ సమన్వయలోపంతో నీరుగారిపోయిందనే చెప్పాలి. గ్రామాల నుంచి పట్టణాల నుంచి ప్రజలను తరలించిన వారిని సమన్వయం చేసేవారు కరువయ్యారు. పీసీసీ చీఫ్ ఆదేశాల మేరకు తొలి సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ఆయా నియోజకవర్గాల ఇంచార్జిలు, మండల నాయకులు, ఆల్ ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నేతలు కష్టపడిన సభా వేదిక నిజామాబాద్ కు వచ్చే సరికి సమన్వయం కుదరలేదు. దానితో గ్రామాల నుంచి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ అభిమానులకు చుక్కెదురయింది. తమ అభిమాన నేత సన్మాన సభ గ్రాండ్ గా జరుగుతుందని చూసేందుకు వచ్చిన వారికి రోడ్డు నుంచి వెనక్కి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశ నిర్వహణ అస్తవ్యస్తంగా జరిగింది.

సభా సమావేశానికి రాకుండానే వెనుదిరిగిన కార్యకర్తలు, ప్రజలు...

మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభకు వచ్చిన ప్రజలకు నిరాశ తప్పలేదు. వారిని పట్టించుకునే వారే కరువయ్యారు. ఉదయం వేళ నిజామాబాద్ కు తరలించిన నాయక గణం వారిని పట్టించుకోలేదు. దాంతో వారికి నిరాశ తప్పలేదు. నిలువ నీడలేక తినడానికి తిండి లేక అలమటించారు. ఉదయం వేళ సమావేశం ఉంటుందని రప్పించి సాయంత్రానికి గానీ సభా ప్రారంభించకపోవడంతో చాలా మంది రోడ్డు నుంచి సభా వేదికకు రాకుండానే వెనుదిరిగారు. అంతేగాకుండా సమన్వయలోపంతో ఇచ్చిన పాసులు అభాసుపాలయ్యాయి. అర్హత లేని లీడర్లు కూడా స్టేజి పై ఎక్కి కూర్చోవడం ఎంత సేపు మైకుల కోసం తగువులాడుకున్నట్లుగానే రెండు నిమిషాల్లోనే ప్రసంగం ముగించాలని పదే పదే సభా అధ్యక్షుడు చెప్పడాన్ని



వచ్చిన అతిథులు, కార్యకర్తలు నిరాశకు లోనయ్యారు. తమ లీడర్లను మాట్లాడనీయకుండా చేసిన వైనంపై మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి సభా వేదిక నియంత్రణ బాధ్యతలను ఇవ్వగా ఎటొచ్చి తనకు ఇదే చివరి సమావేశమని సభ నిర్వహణలో నిర్లక్ష్యం చేశారన్న విమర్శలు వెల్లువెత్తాయి.

మహిళ సమాఖ్యలకే బాధ్యత...

కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ పదవిని నిజామాబాద్ జిల్లాకు నాల్గవ సారి కేటాయించగా బీసీ ముద్దు బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ ఆ పదవి దక్కడంతో సన్మాన సభను గ్రాండ్ గా చేసేందుకు జిల్లాకు చెందిన సీనియర్ నాయకులే ఖర్చంతా భరించినట్లు తెలిసింది. అందులో ఇద్దరు మాజీ మంత్రులు సింహాభాగం ఖర్చు భరించినట్లు తెలిసింది. యాడ్ లకు, ఫ్లెక్సీలకే డబ్బులు ఖర్చయ్యాయని కాంగ్రెస్ నాయకులు చివరి నిమిషంలో చేతులెత్తేశారు. పీసీసీ చీఫ్ ఆదేశాలతో సమావేశంకు పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు ప్రతిసారి మాదిరిగానే ఈసారి కూడా మహిళ సమాఖ్యలపైనే భారం వేశారు. మహిళలకు పాత కలెక్టరేట్ వద్ద ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో వారు కాంగ్రెస్ నాయకులను తిట్టుకుంటువెళ్లడం విశేషం. కాంగ్రెస్ నాయకత్వం అంటేనే మిగులు బడ్జెట్ నాయకులని ప్రతీతిని శుక్రవారం జరిగిన మహేష్ కుమార్ గౌడ్ సన్మాన సభ మరసారి గుర్తు చేసింది. నాయకులు లీడర్ల వద్ద డబ్బులు తీసుకుని క్యాడర్ పైనే భారం వేయడంతో వారు అష్టకష్టాలు పడి క్యాడర్ ను, ప్రజలను తీసుకుని వస్తే సభా వేదికపై తమ అభిమాన నాయకుడిని సన్మానించలేదని, కనీసం ఫోటో దిగనివ్వలేదని మండిపడ్డారు.

# అల్లీపూర్ సొసైటీ ఎఫ్ ఎస్ సీ ఎస్ లో భారీగా అక్రమాలు

**-ప్రజా ధనాన్ని దోచుకున్న హరీష్ రావ్ అనుచరులు.**

**-అవినీతికి పాల్పడ్డ చైర్మన్ సీఈఓ లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సొమ్ము ను రికవరీ చేయాలి.**

**-మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్.**



**అక్షర విజేత సిద్దిపేట** గడిచిన 10 ఏండ్ల లో నియోజకవర్గం లో హరీష్ రావ్ అనుచరులు భారీగా అవినీతికి పాల్పడుతు అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు.ఎఫ్ ఎస్ సి ఎస్.అల్లీపూర్ సోసైటీ ముందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ.అల్లీపూర్ సోసైటీ లో చైర్మన్ మరియు సీఈఓ లు సోసైటీ మందు బస్తాలు కొనుగోలు లో మరియు రైతుల కు సంబందించిన లోన్ల విషయం లో రైతు ల నుండి లోన్లు రికవరీ చేసి అవి సొసైటీ అకౌంట్ లో జమ చేయకుండా తమ వ్యక్తిగత ఖాతాలోకి వేసుకొని ఆ సొమ్మును తమ స్వంత అవసరాలకు వాడుకొని రైతు ల నుండి మళ్ళీ రికవరీ చేస్తూ రైతులను ఇబ్బంది పెడుతూ అడ్డగోలుగా అవినీతి కీ పాల్పడ్డరని.వారు చేసిన అవినీతి పై గత 2 సంవత్సరాల క్రితమే సొసైటీ యాక్ట్ 51 ప్రకారం క్షుణ్ణంగా విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మా పార్టీ నాయకులతో కలిసి ఉన్నత అధికారుల కు పిర్యాదు చేసిన పలుసార్లు ప్రెస్ మీట్ పెట్టి న్యూస్ లో వచ్చిన స్థానిక మాజీ మంత్రి హరీష్ రావ్ తన అనుచరుల కు ఎక్కడ ఇబ్బంది కలుగుతుందో అనే ఉద్దేశ్యం తో అధికారుల పై ఒత్తిడి తెచ్చి విచారణ ను అడ్డుకొని కాలయాపన చేసేలా చేసారని మండిపడ్డారు.ఇప్పుడు మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఉమ్మడి జిల్లా పెద్దలు మంత్రి దామోదర్ రాజా నర్సింహా, మాజీ ఎమ్మెల్యే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికీ తీసుకువెళ్లగా అధికారులు తక్షణమే విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అదేశించారు. వెంటనే విచారణ చేసిన అధికారులు అవినీతికీ పాల్పడింది వాస్తావమేనని సుమారు 1358787 రూపాయల కు చైర్మన్, సీఈఓ లు అవినీతికి పాల్పడ్డారని వారికి రికవరీ నోటిస్ లు జరిచేసారన్నారు.వెంటనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటు అవినీతి పాల్పడ్డ సొమ్ము రికవరీ చేసి, చైర్మన్ సీఈఓ లను డీజల్వ్ చేసి వారి పై క్రమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు.అంతే కాకుండా సొసైటీ లో గత 10 ఏండ్ల కాలం లో జరిగిన అవినీతి పై లోతైనా విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకొని అల్లీపూర్ సొసైటి నీ రక్షించగలరని అధికారుల ను కోరారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, న్యూష్వి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి,ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,ఇబ్రహీంనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు మందపల్లి సంపత్,కస్తూరుపల్లి అధ్యక్షులు నక్క రాజు, ఎల్లయ్య పల్లి అధ్యక్షులు సిద్ధుల కుమార్ స్వామి,చిన్నకోడూరు గ్రామ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశం, అనంతసాగర్ గ్రామ శాఖ ఉప అధ్యక్షులు దొంతరాబోయిన సంపత్,సీనియర్ నాయకులు నముండ్ల వినోద్, పుచ్చాకాయల వెంకటరెడ్డి, మండల తిరుపతి రెడ్డి, మీసం రాకేష్,ఎగుర్ల రాములు,కొమ్ము విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవం

**-ఈ కార్యక్రమంలో నారాయణపేట ఎంఎల్ఏ పర్ణికారెడ్డి**



**అక్షర విజేత నారాయణపేట /ధన్వాడ** ధన్వాడ ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం కార్యక్రమం లో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారుల ఆధ్వర్యంలో అడవుల మరియు వన్యాప్రానుల సంరక్షణ ,వాటి ఆవశ్యకత గురించి అవగాహన గురించి చెప్పారు ఈ కార్యక్రమాన్ని నారాయణపేట ఎంఎల్ఏ పర్ణికారెడ్డి జెండా ఊపి ప్రాంభించడం జరిగినది.అనంతరం ధన్వాడ పట్టణ లో ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ , డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ పద్మారావు ,వారి సిబ్బంది, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శివకుమార్,జూనియర్ కళాశాల అధ్యాపకులు, మరియు విధ్యార్థులు పాల్గొనడం జరిగినది.

# మృతుడి అంత్యక్రియలకు ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గొల్ల మొగులయ్య గురువారం సాయంత్రం ఆకస్మాత్తు గా మృతి చెందాడు. శుక్రవారం గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి మృతుడి అంత్యక్రియల కు 5 వేల రూపాయలు పంపించారు. స్థానిక నాయకులు నల్ల అబ్రహం, ఉప్పరి రమేశ్ గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల ప్రభాకర్, వడేలా బ్రాహ్మచారీ, రమేష్ రెడ్డి, ఎల్లప్ప, రాంచంద్రారెడ్డి, దాసు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించిన పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన

**-కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా యువ నాయకుడు అశోక్ ముదిరాజ్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** శాసనమండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శాసనమండలి సభ్యులు డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ హైదరాబాద్ లోని పట్నం మహేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి శాసనమండలి చీఫ్ విప్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహేందర్ రెడ్డిని కలిసిన వారిలో అశోక్ ముదిరాజ్ తో పాటు శంకర్పల్లి కి చెందిన నాయకులు ఉన్నారు.

# గాయత్రీ దేవి అవతారంలో చండీ మాత



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** మంజూరు నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహా చండీ యాగంలో భాగంగా చండీ అమ్మవారు అన్ని మంత్రాలకు మూలం అయిన గాయత్రీ దేవి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

రొండవరోజు వేద మాత శ్రీ గాయత్రి అమ్మవారిని ఆరాధిస్తే జ్ఞానం సిద్ధిస్తుంది. గాయత్రీ మంత్రం జపిస్తే చతుర్వేదాలు చదివిన ఫలితం కలుగుతుందని తామర పూవులతో అమ్మవారిని పూజించడం చాలా శ్రేష్టం అని వేద పండితులు చెపుతూ అమ్మవారికి పూజలు నిర్వహించి,హోమం నిర్వహించారు..

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసర శారదీయ దసరా నవరాత్రి మహోత్సవాలు



**అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర** రెండవ రోజు బ్రహ్మాచారిణీ అలంకార దర్శనం అమ్మవారి అవతారాల్లో రెండో అవతారం బ్రహ్మాచారిణీ.
గురువు వద్ద బ్రహ్మచర్యాశ్రమంలో తోటి విద్యార్థినులతో ఉండే అమ్మవారి అవతారం. నవదుర్గల్లో రెండో అవతారమైన బ్రహ్మాచారిణీ దేవిని నవరాత్రుల్లో రెండవ రోజు పూజిస్తారు. తెల్లని చీర దాల్చి, కుడి చేతిలో జప మాల,ఎడమ చేతిలో కమండలం ధరించి ఉంటుంది బ్రహ్మాచారిణీ దేవి.
ఈమె నామస్మరణతో కర్మబంధాలు చెదిరిపోయి మోక్షం సంప్రాప్తిస్తుంది.శివుణ్ణి పతిగా పొందేందుకు తపించిపోయిన రాజకన్య.ఈమెను ఆరాధిస్తే మనస్సుకు ఏకాగ్రత కలుగుతుంది.
ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ విశేష పూజ నైవేద్యం పులిహోర నివేదించారు అమ్మవారి దర్శనానికి తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్రల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు

# సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

**-బతుకమ్మను అలంకరించిన డాక్టర్ వసుంధర.**



**అక్షర విజేత తిరుమలాయపాలెం** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వసుంధర అన్నారు .తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుంధర మాట్లాడుతూ మహిళలకు ఎంతో ప్రత్యేకమైన బతుకమ్మ వేడుకలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, మండల ప్రజలు ఆయు ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరారు. బతుకమ్మ వేడుకలను డాక్టర్ వసుంధర స్వయంగా తన సిబ్బందితో కలిసి బతుకమ్మను వివిధ రకాల ప్రత్యేకమైన పూలతో బతుకమ్మ ను అలంకరించి బతుకమ్మను ఎత్తుకొని మహిళలతో ఆమె స్వయంగా నృత్యాలతో ఆటపాటలతో సంతోషంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. అంతా ఒక్కచోట చేరి పూజలు చేశారు.బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలుచుకుంటూ వివిధ రకాల పాటలతో సందడి చేశారు. తన తోటి సిబ్బంది సైతం సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో . హెచ్ వి మాధవి, స్టాఫ్ నర్స్ బాల త్రిపుర సుందరి, ఏఎన్ఎంలు సుభద్ర, ఉమా, పద్మ, ఉప్పలమ్మ, వసంత, ఆదిలక్ష్మి , ఉపేంద్ర, అనూష, ల్యాబ్ టెక్నీషియన్ నగేష్, ఫార్మసిస్ట్ లింగమూర్తి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కే.సాయి రామాదేవి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, శుక్రవారం రోజు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ కె.సాయి రమాదేవి,ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ ఎంవి యాక్ట్ కేసుల గురించి వివరించారు.

# మహేష్ గౌడ్ మృతి బిజెపికి తీరని లోటు

**-బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి**

**-పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బుర్ర మహేష్ గౌడ్ శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం చిట్యాల సివిల్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సత్యపాల్ రెడ్డి చిట్యాల మండల కేంద్రంలోని తన నివాసం వద్ద ఉన్న పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి..ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుర్ర మహేష్ గౌడ్ మృతి బిజెపి పార్టీకే కాకుండా కుటుంబానికి తీరని లోటని అన్నారు. అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయనకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రుల అశ్రునాయాల మధ్య ఆయనకు ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, చిట్యాల బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, చిట్యాల గౌడ సొసైటీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బిజెపి నాయకులు చెక్క నర్సయ్య, మైదం శ్రీకాంత్, గుండా మణికుమార్, గౌడ సంఘం నాయకులు మంద సుదర్శన్ గౌడ్, వేముల కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దనాగరం స్టేజి మాజీ సర్పంచిని పరామర్శించిన ప్రభుత్వ విప్



**అక్షర విజేత నర్సింహులపేట** వైరల్ జ్వరంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డిని వారి స్వగృహంలో పరామర్శించిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్.డాక్టర్. రామచంద్రనాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ బలరాం నాయక్.. ఇటీవల కాలంలో తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న పెద్ద నాగారంస్టేజి మాజీ సర్పంచ్ సోమిరెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టాలని అలాగే ఆరోగ్యం పట్ల తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ సమితి అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, దంతాలపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత, మానకొండూరు :** అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన వారికి ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో ఏర్పాటుచేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజా భవన్ లో తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 81 మంది లబ్ధిదారులకు రూ. 21,43,500 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అదర్శ పాఠశాల పనుల పురోగతిపై ఐడిఓసి లోని సమీక్ష సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల ఆధునీ కరణకు సంబంధించి చేపట్టిన పనుల ఎంబి లను సకాలంలో అందించేలా చూడాలని, అదేవిధంగా ఈఈ లు ఎంబి లను సబ్మిట్ చేయడంలో దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు మంజూరైన పనులు అందులో పూర్తయిన పనుల వివరాలను గురించి కలెక్టర్ వాకబు చేయడంతో పాటు వీలైనంతగా త్వరగా మంజూరు ఇచ్చిన పనులను పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, పంచాయిత్ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రాములు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలి

**-సెర్ప్ సీఈవో, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డులు అందించే దిశగా అధికారులు పనిచేయాలని సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లిలో డిజిటల్ కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి సెర్ప్ సీఈఓ, జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆ డిజిటల్ కార్డు అందజేయనున్నట్లు, అధికారులు మున్సిపల్ వార్డుల్లో, గ్రామాల్లో వచ్చే అధికారులకు తమ కుటుంబాల సమాచారాన్ని అందజేయాలన్నారు. సర్వే బృందాలు తమ గ్రామాలకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ సమాచారాన్ని అందజేయాలని ఆమె ప్రజలకు సూచించారు. ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న కుటుంబాలు విడిగా ఉండాలనుకుంటే కుటుంబ యజమానిగా ఉండవలసిన వారితో వేరుగా డిజిటల్ కార్డు పొందేందుకు సమాచారాన్ని సర్వే బృందాలకు తెలియజేసి నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. సర్వే బృందాలు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు కొందరు కుటుంబ సభ్యులు అందుబాటులో లేనట్లయితే డిజిటల్ కార్డు నిమిత్తం ఫోటోను తీసుకునేందుకు సమయం ఇచ్చి వివరాలు సేకరించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఇడియం మహమూద్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మల్సాని బ్రదర్స్ కు ఆకుతోట ఆత్మీయ పరామర్శ



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్సాని బాపురావు, మల్సాని రాజేశ్వరరావుల తల్లి మల్సాని ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా తన అనుచరుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి శుక్రవారం మల్సాని బ్రదర్స్ ను ఆత్మీయంగా పరామర్శించి..ఓదాచారు ఈ సందర్భంగా మృతి చెందిన మల్సాని ప్రమీల ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, పడిదల నర్సింగారావు, ఆకుతోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిః** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని శుక్రవారం చర్లపాలెం శివాలయంలో అలాగే ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేయించిన చర్లపాలెం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు వివిధ సంఘాల అధ్యక్షులు ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, చెవుల ఉమా, వాసు రెడ్డి, యాకన్న,నాగిరెడ్డి, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**అక్షర విజేత కొండపాక** కొండపాక అప్పుల బాధతో కలత చెందిన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండపాకలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కొండపాకకు చెందిన శ్రీరామ్ మహేష్ 38 కులవృత్తి అయిన సెలూన్ నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. ఇటీవల ఇంటి నిర్మాణం చేసి గృహప్రవేశం కూడా చేశాడు. ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల అప్పు చేశాడు . అప్పు ఎలా తీర్చాలో మనస్థాపానికి గురై కలత చెంది శుక్రవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకున్నాడు. పై ఫ్లోర్ కి వెళ్ళిన భార్య రమ వచ్చి చూసేసరికి వేలాడుతున్నాడు. వెంటనే కిందికి దించి సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. భార్య రమ ఫిర్యాదు మేరకు కుకునూరు పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



**అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి)** కుకునూరు పల్లి.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డిజిటల్ కార్డు సర్వే ను కుక్కునూరు పల్లి మండల పరిధిలోని ముద్దాపూర్ లో నిర్వహిస్తున్నారు .డిజిటల్ సర్వే తీరును ఆర్డఓ బన్సీలాల్ పరిశీలించారు .ముద్దాపూర్లో గురువారం నాడు జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రారంభించారు. ఈరోజు గజ్వేల్ ఆర్డిఓ సందర్శించి సర్వే తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు .ఈయన వెంట తహసిల్దార్. ఎంపీడీవో. ఎంపీవో. ఏపీఎం తదితరులున్నారు.

# రూ.139 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం రోజున మునిసిపాలిటీ పరిధిలోని 14, 17, 29, 23, 25 వార్డులైన జంగేడు, సుభాష్ కాలనీ, రాజీవ్ నగర్, కారల్ మార్క్స్ కాలనీ లల్లో టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్ – 4 కింద రూ.139 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు .

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**– మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీ..**

**–ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు...**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్ననట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం గణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో 14.19 లక్షల ఉచిత చేప పిల్లలను వొదిలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క తో పాటు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తెలంగాణ ఫిషరీష్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తో కలసి చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఉచిత చేప పిల్లలు పంపిణీ ద్వారా మత్యకారులకు ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు జలాశయాలల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. చెరువే మన జీవనాధారమని గత ప్రభుత్వ హయాంలో చెరువులు అన్ని అన్యాక్రాంతం అయ్యాయని, నీళ్ళు వెళ్లకుండా పూడ్చి వేశారని తమ ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు చర్యలు చేడుతుంటే అడ్డుపడుతున్నారని అన్నారు. చెరువుల పట్టంగా హైదరాబాద్ కు పేరుందని అట్టి చెరువులను కాపాడుకోవాలని తెలిపారు. చెరువులను కాపాడుకోపోతే భవిష్యత్తు తరాలకు అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. నీలి విప్లవం రావాలని తద్వారా మత్యకారులు అభివృద్ధి జరగాలని అన్నారు. చెరువు ఎగువనున్న పంట పొలాల నుండి మందులు చల్లిన నీరు చెరువుల్లో చేరడం వల్ల చేపలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని అట్టి నీళ్ళు చెరువుల్లో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చెరువులు ద్వారా చేపలు పెంపకంతో పాటు వ్యవసాయం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెలు, చేపలు పథకాలలో అవినీతికి పాల్పడినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. మత్యకారులు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యత కలిగిన చేప పిల్లలు వేస్తున్నామని అన్నారు. అవినీతికి పాల్పడితే సహించమని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 200 లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ తో పాటు 18 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని అన్నారు.

## గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ

**– చిల్లంచర్ల రామప్ప చెరువులో చేప పిల్లల వితరణ**

**– ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్**



**అక్షర విజేత మరిపెడ:–** మరిపెడ పట్టణ కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్టును మానుకోట జిల్లా ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ అందజేశారు.అనంతరం మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామంలోని రామప్ప చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని,కల్లు గీసే గౌడ్ అన్నల సాహసాన్ని మెచ్చుకోవాలని వారికి బీమా సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు.ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఉచితంగా



చేప పిల్లలను అందజేస్తున్నారు కావున గ్రామాలలో సభలను నిర్వహించి వారికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి చేపల పెంపకం తో పాటుగా చేపలపై మరి ఏ విధంగా ఆదాయం వస్తుందో తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి,జిల్లా, మండల మత్స్యశాఖ అధికారులు,కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి నాయక్,అజ్మీరా శ్రీను, పెండ్లి శ్రీనివాసరెడ్డి, అఫ్జల్,గండి వీరభద్రం గౌడ్,జాటోత్ సురేష్,విజయ్ నాయక్,ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, చిల్లంచర్ల ముదిరాజ్ సంఘం నాయకులు,ముదిరాజ్ కులస్తులు,కాంగ్రెస్ నాయకులు ఇంకా పాల్గొన్నారు.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత వాజేడు** వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ లను ఆసుపత్రిలో పేర్చి ఆసుపత్రి ప్రాంగణంలో మధ్యలో ఉంచి ఒకరు పడుతుంటే అందరూ అదేవిధంగా పడుతూ చప్పట్లు కొట్టుకుంటూ సంబరంగా డిప్యుటీ తహసీల్దార్ రాహుల్ చంద్రవర్మ, ఎంపిడిఓ విజయ, వైద్య అధికారి కొమరం మహేందర్,మధుకర్,వైద్య సిబ్బంది బతుకమ్మ లు ఆడారు.ఈ కార్యక్రమంలో మాతా శిశువు సంరక్షణ వైద్యాధికారి యోహిత,పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస, సిబ్బంది, వెంకటరమణ, కోటిరెడ్డి, శేఖర్,ప్రశాంత్,రజనీకాంత్,సత్య నాగవేణి,ఛాయాదేవి, రాజేశ్వరి,లలిత కుమారి, కన్యాకుమారి,అనుష,మౌనిక, ఆశా కార్యకర్తలు, సరిత,శాంత కుమారి,దేవి,శివకుమారి, అరుణ,లక్ష్మి,జ్యోతి,నాగలక్ష్మి, నాగమణి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# వ్యభిచార గృహంపై దాడి చేసి విటులను పట్టుకున్న పోలీసులు



**అక్షర విజేత సిద్దిపేట** శుక్రవారం రోజు సాయంత్రం సమయమున సిద్దిపేట పట్టణం శివాజీ నగర్ చంద్రమౌళి ఇంటిలో వేరే ఆడవారిని తీసుకొని వచ్చి వ్యభిచారం చేయించుచున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు వెళ్లి దాడి చేసి నలుగురు విటులు.బూర శ్రీనివాస్, ప్రభుత్వ టీచర్,మోతె వెంకటేష్,కొత్తపల్లి శంకర్,మిద్దె ప్రసాద్.ఉడకం చంద్రమౌళి, హెూమియోపతి డాక్టర్, పరారీలో ఉన్నాడు.ఒక మహిళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 2000/- రూపాయలు నగదు.కండోమ్స్, 6 సెల్ సెల్ ఫోన్స్ ఫోన్స్, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని విటులను, విటురాలను పట్టుకోవడం జరిగింది.సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూలి సిద్దిపేట జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో కానీ ఇతర ప్రదేశాలలో సంఘ వ్యతిరేక కార్యక్రమాలు, జూదం, పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారమున్న, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445, 8712667446, 8712667447, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈజీఎస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** శుక్రవారం సమికృత జిల్లా కార్యాలయ సముదాయంలోనీ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 2024-25 సంవత్సరంలో ఈజిఎస్ లో చేపట్టబోయే పనుల గుర్చి ఎపిఓ, ఈసి, టిఎ, ఈజిఎస్ సిబ్బందికి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంకి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...

2024-25సంవత్సరానికి కొత్త పనుల గుర్తించడం, క్రితం సంవత్సరం చేపట్టిన పనులు సైతం పూర్తి చెయ్యాలి. ఎన్ఆర్ఈజిఎస్ లో కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. లబ్దిదారులకు సకాలంలో పనులను కల్పించాలి. అలాగె గ్రామల్లొ నర్సరిలకు స్థల అన్వేషణ చేసుకుని భూమిని చదును చెసి ఎక్కువ శాతం ఈత, తాటి, మొరియా విత్తనాలను సెకరించుకుని ఎర్రమట్టి, నల్లమట్టి లను సమకూర్చుకోవాలి. అలాగే జిల్లాలో శనిగరం, సింగరాయకొండ, తపాస్ పల్లి జలశయాలలో డిస్ట్రిబ్యూషన్ కెనాల్లను పూడిక తీత, పిచ్చి మొక్కల తొలగింపు ప్రక్రియ కోసం ఇరిగేషన్, ఈజిస్ అధికారులు కలిసి ఈజిఎస్ లొ పనులను పూర్తి చేసెందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామిణాబివృద్ది శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, అడిషనల్ పిడి బాలకృష్ణ, ఎపిడి శివాజీ, క్యూసి లు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సు ను జయప్రదం చేయండి



**అక్షర విజేత సిద్దిపేట** శుక్రవారం రోజు అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సు ను జయప్రదం చేయండి అంటూ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. అక్టోబర్ 9 2024 ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాదు నందు సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో ప్రారంభో ఉపన్యాసం ప్రొఫెసర్ జి హరగోపాల్ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తరపున మాట్లాడుతారు ప్రొఫెసర్ కాశీం ప్రజాస్వామిక తెలంగాణ ప్రజా ఫ్రంట్ గూర్చి ఉపన్యసిస్తారు. ప్రజా ఉద్యమాలు నిర్బంధం ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడతారు మహిళలు దళితులపై జరుగుతున్న మనువాదుల దాడులు పై కాత్యాయని విద్మహే ఉపన్యసిస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానాలపై ఎన్ వేణుగోపాల్ వీక్షణం సంపాదకులు మాట్లాడుతారు. కావున జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు సత్తయ్య, దుర్గారాములు, విజయ్ పాల్గొన్నారు

# తాండూర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో అరుదైన క్యాన్సర్ రోగానికి శాస్త్ర చికిత్స

**-డాక్టర్, మహేందర్ వర్మ, డాక్టర్ ఆశిష్, డాక్టర్, అగాత -అరుదైన క్యాన్సర్ రోగానికి శాస్త్ర చికిత్స**





**అక్షర విజేత, తాండూర్** తాండూర్ పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ లో శుక్రవారం అరుదైన క్యాన్సర్ రోగానికి శాస్త్ర చికిత్స అందించడం జరిగింది. వివరాలలో వెళ్తే జి వెంకటమ్మ w/o సాయప్ప చౌదర్పల్లి (గ్రామం) బొమ్మిరాస్పేట్ (మండల్) గత కొంతకాలంగా వెంకటమ్మ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ హాస్పిటల్ లో చూయించుకుంటే ఓవారిన్ క్యాన్సర్ అని తేలడం జరిగింది. అప్పుడు ఆమె కుటుంబ సభ్యులు ఆమెను తాండూర్ కు తీసుకొచ్చి తాండూర్ బాలాజీ నర్సింగ్ హెూమ్ లో మళ్ళీ ఆమెకు క్యాన్సర్ టెస్ట్ చేస్తే ఓరియన్ క్యాన్సర్ తో పాటు అపెండెక్స్ క్యాన్సర్ కూడా ఉంది అని తేలడంతో శుక్రవారం తాండూర్ బాలాజీ నర్సింగ్ హెూమ్ లో ఎక్స్ప్లొరెటివ్ లాపరెటమి ద్వారా డాక్టర్ మహేందర్ వర్మ, డాక్టర్ ఆశిష్, డాక్టర్ అగాత, స్టాఫ్ మెహబూబ్,నూరి, గంగ,వారి ఆధ్వర్యంలో అరుదైన అపెండెక్స్ క్యాన్సర్ ఓరిన్ క్యాన్సర్ కు శాస్త్ర చికిత్స చేయడం జరిగింది.

### విజయ దుర్గామాత

# గాయత్రి మాతగా దర్శనం



**అక్షర విజేత కొండపాక** సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవములు వైభవోపేతంగా జరుగుతున్నాయి శుక్రవారం నాడు విజయదుర్గా మాత గాయత్రి మాతగా దర్శనం ఇచ్చింది.ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు పట్టువస్త్రాలతో అలంకరించి చతుష్షష్టి ఉపచారపూజ చేశారు పది గంటల నుండి సుబ్రహ్మణ్య స్వామి సన్నిధిలో రాహుకాల పూజ నిర్వహించారు అనంతరం నవావరణ హవనం చేశారు.భక్తుల జరధ్వానాల మధ్య పల్లకీ సేవ క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభను ఇనుమడింపజేసింది. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు

# బతకమ్మ ఆడడానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్న మహిళలు

**-గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు**



**అక్షర విజేత కొండపాక** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో ఆడపడుచులకు సంబరమైన పండుగ బతుకమ్మ పండుగ, ఆడపిల్లల ఆత్మగౌరానికి ప్రత్యేకత బతుకమ్మ పండుగ అని అమ్ముల బాల నరసయ్య అన్నారు. గురువారం రోజు సిపిఎం గ్రామ శాఖ సమావేశం వెలికట్టలో అమ్ముల బాల్ నరసయ్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఆడుకోవడానికి స్థలం లేక బజారులో పెట్టి ఆడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు దీంతో వాహనదారులు వెళ్లడానికి అనేక ఇబ్బందులు, చిన్నపిల్లలు అటు ఇటు తిరుగుతూ ఉన్న సందర్భాలలో ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి గ్రామంలో కావాల్సిన ఆటస్థలం ఉన్నదని గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే పాపాన లేరు గ్రామ కార్యదర్శి నరసింహులు గ్రామపంచాయతీ గ్రామ కంఠం ప్రభుత్వ స్థలం ఉందని చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి స్థలంలోని పిచ్చి చెట్లను గడ్డి చేతన తొలగించి శుభ్రం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను ప్రస్తుత డీఎస్సీ నియమకాల్లో అమలు చేయాలి.

**-తప్పేట పర్షరాములు బి.ఆర్.ఎస్.వి నంగునూర్ మండల కో ఆర్డినేటర్**



**అక్షర విజేత, నంగునూర్:-** ఎస్సీ ఎ, బి, సి, డి వర్గీకరణను ప్రస్తుత డీఎస్సి నియమకాల్లో అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నంగునూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల కో ఆర్డినేటర్ తప్పేట పర్షరాములు డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి గత ఆగష్టు నెల 1వ తేదీనా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల్లో దశాబ్దాల కల సాకారం అయిందని అందరికి రిజర్వేషన్ ఫలాలు అందుతాయి అని అనుకునే లోపే డిఎస్సీ ఫలితాలు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలుచేయకుండా ఫలితాలు ప్రకటించడం ఆయనకు మరియు కాంగ్రెస్ పార్టీకి మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలపై ఎంత వరకు ప్రేమ ఉందో అర్థం అవుతుందని దుయ్యబట్టారు.

సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మేము వెంటనే అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో తెలంగాణ ప్రజలందరి ముందు వెంటనే అమలు చేస్తామని చేప్పి తరువాత ఇచ్చిన మాట మార్చడం ఇది కాంగ్రేస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటైందని ఆరోపించారు. ఇప్పటికైనా నియామక ప్రక్రియ పత్రాలు ఇచ్చే లోపు తమ తప్పును సరిచేసుకొని ఎస్సీ ఎ,బి,సి,డి వర్గీకరణ ప్రకారం నియామక పత్రాలు ఇవ్వాలని కోరుతున్నాము లేని పక్షంలో తర్వాత జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాము.

# పిట్లంలో త్రిశూల్ హాస్పిటల్ ను ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే



అక్షర విజేత పిట్లం. పిట్లంలో త్రిశూల్ ప్రవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించిన జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .పేద మధ్యతరగతి వాళ్లను దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వాహకులకు తెలిపారు.ఆస్పత్రి యజమాన్యం ,సిబ్బందికి ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



అక్షర విజేత పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బిచ్కుంద స్వచ్ఛంద సేవా సంస్థ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో డబ్బులను ఏ విధంగా పొదుపు చేసుకోవాలి బ్యాంకుల పైన అవగాహన సైబర్ మోసగాళ్లు పైన అవగాహన ఏటీఎం వాడడం వల్ల ఉపయోగాలు డిజిటల్ పేమెంట్స్,ప్రమాద ఇన్సూరెన్సుల పైన అవగాహన కార్యక్రమంపైన కళా జాతర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ కౌన్సిలర్ లు ముఖేష్, రవికుమార్, రవీందర్,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,గ్రామ యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు హాజరైన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



అక్షర విజేత పిట్లం. టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి సారి సొంత జిల్లా నిజామాబాద్ కు విచ్చేసిన సందర్భంగా పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి మంత్రులు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.. అనంతరం నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్ లో అభినందన సన్మాన సభ ఏర్పాటు చేశారు.. ఈ సభకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు హాజరయ్యారు..

# దళితుని బిడ్డకు డాక్టరేట్ పట్ట



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి కోరుట్ల పట్టణం లోని దళిత భాగంలోని మోచి వర్గానికి చెందిన ఓటరికారి ఉపేందర్ – అరుణ కుమారుడు డాక్టర్ ఓటరికారి దినేష్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి కెమిస్ట్రీ విభాగం లో, తాను చేసిన పరిశోధనలకు గాను బెస్ట్ థీసిస్ అవార్డు తో పాటు డాక్టరేట్ ను అందుకోవడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిన, 24వ స్నాతకోత్సవంలో భాగంగా డా. కామేశ్వరిదేవి మెమోరియల్ అవార్డు పేరు మీదుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జగదీశ్వర్ రావు , చైర్మన్ సీతారామ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు.

# ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావం కలిగించడం గురించి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



అక్షర విజేత సిద్దిపేట ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు, మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు.అందులో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బ్లాక్ లో వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే 100 కాల్ చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తారని ప్రజలు మహిళలు ఎలాంటి భయాలకు ఆందోళనకు గురికాకుండా నిర్భయంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు. అవుట్ పోస్టులో 24×7 పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడిన ఏవైనా సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



అక్షర విజేత:చిగురుమామిడి: చిగురుమామిడి మండలంలోని 14 మందికి శుక్రవారం మండల తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, తాజా మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ చేతుల మీదగా 14లక్షల 1 వెయ్యి 624 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత ,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మండల సీనియర్ నాయకులు కోనేటి రాములు, కవ్వంపల్లి సంజీవ్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, కానవేణి శివకుమార్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకుడు సత్యనారాయణ, గందె రాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు ఠాగూర్ రానా ప్రతాప్, ఎనగందుల శివకుమార్,నాయకుడు ఖాతా తిరుపతి,ఠాగూర్ దిలీప్ సింగ్, గజ్జల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహ ఆవిష్కరణ.



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల ముందు ఏర్పాటుచేసిన స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు స్థానిక నాయకులతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి జువ్వాడి రత్నాకర్ రావు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఆది శ్రీనివాస్,. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సి భాను ప్రసాద్, భువనగిరి ఎంపీ కిరణ్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ . జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరపెల్లి మోహన్,. కొండూరి రవీందర్ రావు. కూన శ్రీశైలం గౌడ్ . బొమ్మ శ్రీరామ్, జగిత్యాల మున్సిపల్ చేర్మెన్ ఆడువాలా జ్యోతి. మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మున్సిపల్ చేర్మెన్ అన్నం లావణ్య అనిల్. ఇబ్రహీంపట్నం. మల్లాపూర్ మండలలా మార్కెట్ కమిటీ చేర్మెన్ లు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి.పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయింది

## – సిపిఐ జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు కట్టబోయిన శ్రీనివాస్




అక్షరవిజేత,గార్ల : సిపిఐ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయింది అని జిల్లా నాయకులు , రాష్ట్ర నాయకులు కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు.కట్టే బోయిన వెంకటరత్నం మరణంతో ఆత్మీయుడిని, మంచి నాయకున్ని కోల్పోయామని మండల అధ్యక్షుడు జంపాల వెంకన్న అన్నారు.ఇటీవల యాక్సిడెంట్ లో సిపిఐ పార్టీ నాయకులు వెంకటరత్నం మృతి చెందగా గార్ల మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో గురువారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు మంచి వ్యక్తిత్వం, నడవడిక, పట్టుదల కలిగిన నాయకుడు అని కొనియాడారు. గ్రామంలో అందరినీ కలుపుకొనిపోతూ సిపిఐ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని. ఈయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు.అనంతరం వెంకటరత్నం కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన వివిధ పార్టీల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో వైభవంగా సామూహిక కుంకుమార్చనలు...



అక్షర విజేత,పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట పట్టణంలోని తిరుమలాపూర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గా మాత మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పీటలు ఏర్పాటు చేసుకొని పసుపు కుంకుమలతో సామూహిక కుంకుమార్చనలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల మహిళ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన చకిలం విశాల. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో సూర్యాపేట జిల్లా విద్యార్థుల ప్రతిభ అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి.



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** గత నెల వరంగల్ నందు కియో జపాన్ చోటో ఖాన్ కరాటే వాళ్లు నిర్వహించిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ నందు జపాన్ కరాటే అసోసియేషన్ వరల్డ్ ఫెడరేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ చీఫ్ షేక్ సయ్యద్ కరాటే విద్యార్థులు వివిధ కేటగిల్లో పాల్గొని మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఈ రోజు జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్ నందు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ 40 వార్డు కౌన్సిలర్ తాహెర్ పాషా, సీనియర్ కరాటే మాస్టర్ మున్సిపల్ కోఆప్షన్ రియాజుద్దీన్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వై వి, మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు తూడి నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బైరు వెంకన్న, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ప్రజాస్వామిక పోరాటంలో

## న్యాయవాదుల పాత్ర కీలకం ధర్మార్జున్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** భారత స్వాతంత్ర పోరాటం నుండి మొన్న జరిగిన తెలంగాణ విముక్తి వరకు కూడా జరిగిన ప్రతి పౌర ,,ప్రజాస్వామిక ఉద్యమాలలో న్యాయవాదు లు కీలక పాత్ర పోషించారని తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు . శు క్రవారం నాడు తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయం జరిగిన తెలంగాణ జన సమితి లీగల్సేల్ జిల్లా కమిటీ నిర్మాణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .న్యాయవాదులు సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తులు అని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో కనీస ప్రజాస్వామిక విలువలు లేకుండా కేసీఆర్ అణచి వేత పాలన సాగించాడు .రాజకీయాలను కలుషితం చేశాడు.డబ్బులు,అవినీతి చుట్టూ అధికారాన్ని రాజకీయాలను తిప్పినాడు అని విమర్శించినాడు .తెలంగాణలో రాజకీయాల మార్పే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ జనసమితి పార్టి కి న్యాయవాదులు అండగా ఉండాలని కోరారు. లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్ర కాంత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమా శంకర్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, లీగల్ సెల్ నాయకులు,వీరేష్ నాయక్ బొజ్జ అనిల్ , సుధాకర్ గౌడ్ ,సతీష్ ,పాషా, సుధాకర్ గౌడ్, ఇట్టమల్ల శ్రీనివాస్, నవీన్ , లోకేష్, తది తరులు పాల్గొన్నారు అనంతరం సమావేశం పలితీర్మానాలను ఆమోదించింది. 1,న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి., 41 సి



ఆర్ పీసీ నీ రద్దు చేయాలి, జూనియర్ న్యాయవాదులందరికి స్కాలర్ షిప్ లు అందజేయాలి,న్యాయవాదుల కు హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసి ఇండ్ల ప్లాట్లు,కేటాయించాలి.నూతన కమిటీ ఏర్పాటు జన సమితి పార్టీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ జన సమితి లీగల్ సెల్ సమావేశంలో జిల్లాకు నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కుంచం చంద్రకాంత్ ప్రధాన కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన యువ న్యాయవాది షేక్ నాగుల్ పాషా, ఉపాధ్యక్షులుగా ధరావత్ వీరేష్ నాయక్, బొజ్జ అనిల్, భాష బోయిన వేణు రాజు, సహాయ కార్యదర్శులు గా మంగు నాయక్,సుధాకర్ గౌడ్, సతీష్ యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులుగా నవీన్ శ్రీనివాస్ బచ్చలకూరి గోపీలను ఎన్నుకున్నారు

## ఈ రోజు బతుకమ్మ పండుగలో "ముద్దపప్పు బతుకమ్మ"



**అక్షరవిజేత,గాంధారి:** మూడో రోజు ఆశ్వయుజ విదియ నాడు 'ముద్దపప్పు బతుకమ్మ'గా పూజిస్తారు. ఇవాళ ముద్దపప్పు , పాలు , బెల్లంతో నైవేద్యం తయారు చేస్తారు.ఇవాళ తామర పాత్రల్లో మూడంతరాలలో చామంతి , సీతమ్మజడ , రామబాణం , మందార పూలతో బతుకమ్మను పేరుస్తారు. శిఖరంపై పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచుతారు. ఉదయం పూజలు చేస్తారు. ఇలా చేస్తే ఆరోగ్యం , బోగభాగ్యాలు కలుగుతాయని తెలంగాణ ప్రజల విశ్వాసం.

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..

విశాలమైన ప్రదేశంలో తొలుత వెంపలి చెట్టును నాటి... దానిపై పసుపు కుంకుమను చల్లుతారు. అనంతరం బతుకమ్మలను ఆ చెట్టు చుట్టూ ఉంచుతారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఒకరి చేయి ఒకరు పట్టుకొని కోలాటాలు చేస్తారు. మరికొందరు చేతిలో రెండు కర్రలను పట్టుకొని కోలాటం చేస్తారు.

బతుకమ్మ బతుకమ్మ ఊయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...., ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్కజాములాయే చందమామ... , పసుపుల పుట్టింది గౌరమ్మా... పసుపుల పెరిగింది గౌరమ్మా... అంటూ చప్పట్లతో కష్టసుఖాలను తెలియజేసే జానపద పాటలు పాడుతారు. బంధాలు , బంధుత్వాలపైనా పాటలు పాడుతారు. పిల్లాపెద్దా కలిసి ఐక్యతా , సోదరభావం , ప్రేమానురాగాలతో జరుపుకుంటారు.

గంగమ్మ మెరిసే.. గౌరమ్మ మురిసే.. చీకటి పడే వరకు మహిళలంతా బతుకమ్మ ఆడుకుంటారు. అనంతరం బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు. తర్వాత ఇంటి నుంచి తీసుకొచ్చిన నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పించి.. ఒకరికొకరు పంచిపెడతారు. బతుకమ్మ పేర్చిన ఖాళీ షిబ్బి , తాంబాలంతో పాటలు పాడుకుంటూ.. బతుకమ్మను గుర్తు తెచ్చుకుంటూ ఇళ్లకు చేరతారు.

పల్లెల్లో కోలాహలం

ఆడబిడ్డలంతా తమ పుట్టిళ్లకు చేరుకుని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు చేసుకుంటారు. ఆడపడచుల రాకతో ప్రతి ఇంటా కోలాహలం మొదలైంది. చదువు పేరిట ఇంటికి దూరంగా వెళ్లిన వాళ్లంతా తమ ఊళ్లకు చేరుకున్నారు. బంధువులు , స్నేహితులతో రాష్ట్రంలోని పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి.

## ఈదులగట్టేపల్లిలో విషాదం

### - షార్ట్ సర్క్యూట్ తో ఏడేళ్ల బాలుడు సజీవ దహనం.

**అక్షరవిజేత, మానకొండూరు :** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఈదుల గట్టేపల్లిలో దారుణ సంఘటన చోటుచేసుకుంది షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఏడేళ్ల బాలుడు సజీవ దహనమయ్యాడు గ్రామంలో నివాసముంటున్న అంగిడి అనిత రాజు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి ఇంట్లో నిద్రిస్తున్న వారి కుమారుడు అంగిడి సాయికుమార్ (7) మంటల్లో సజీవ దహనం అయ్యాడు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.



## పవన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అక్షరవిజేత,గాంధారి:** గాంధారి మండల కేంద్రంలోపవన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత స్వాములకు ఎల్లమ్మ ఆలయం దగ్గర బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నందు, రమేష్ ,అంజి ,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## కుటుంబాల సమగ్ర సమాచారం తో సర్వే... అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా మున్సిపాలిటీ పట్టణంలో ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యం గా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో పత్తే నగర్ 20వ వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన. డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వే ను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వయంగా కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. సర్వే పగడ్బందీగా నిర్వహణకు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. దారిద్ర్య రేఖ కు దిగువ (బిపిఎల్) దారిద్ర్య రేఖ కు ఎగువ (ఏపిఎల్) తో సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా దేశస్థాయిలో ఆధార్ కార్డు కు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు.మున్సిపాలిటీ పరిధిలో 289 కుటుంబాలు లక్ష్యంగా నాలుగు బృందాలుగా విడిపోయి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి కుటుంబం యొక్క సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరూ అధికారులకు అవసరమైన సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు.సర్వేలో ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుందని ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కొనడం జరుగుతుందని చెప్పారు. నిష్పక్షపాతంగా పారదర్శకం గా సర్వే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జానీ మాస్టర్ కు మధ్యంతర బెయిల్

**అక్షర విజేత రాజేంద్రనగర్** నార్సింగ్ పోలీస్ స్టేషన్ లో పోక్సో చట్టం కేసులో అరెస్టై చంచల్ గూడ జైల్లో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు బెయిల్ మంజూరు అయింది. ఈనెల 6 నుండి 10వ తేది వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తున్నట్లుగా రంగారెడ్డి జిల్లా కోర్టు తెలిపింది.జాతీయ అవార్డుల కార్యక్రమానికి హాజరవ్వాలని అందుకుగాను బెయిల్కు జానీ మాస్టర్ దరఖాస్తు చేసుకోగా.. పరిశీలించిన రంగారెడ్డి న్యాయస్థానం ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ బెయిల్ మంజూరు చేసింది. అక్టోబరు 10వ తేదీ ఉదయం 10 గంటలకు కోర్టు ఎదుట హజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది. రెండు లక్షల చొప్పున రెండు పూచికత్తులు సమర్పించాలని పేర్కొంది. ఈ సమయంలో మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని, అలాగే మరో మారు మధ్యంతర బెయిల్ పిటిషన్ దాఖలు చేయకూడదని కోర్టు ఆదేశించింది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. "2017లో జానీ మాస్టర్ పరిచయమయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా



తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. వేధింపులు భరించలేక జానీ మాస్టర్ బృందం నుంచి బయటకొచ్చేశాను. అయినా సొంతంగా పని చేసుకోనివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రానీయకుండా ఇబ్బంది పెట్టాడు" అని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆయన్ని అరెస్టు చేసి కస్టడీకి తరలించారు. మరోవైపు, ఉత్తమ కొరియోగ్రాఫర్గా జానీ మాస్టర్కు ఇటీవల జాతీయ అవార్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అక్టోబర్లో జరగనున్న అవార్డుల ప్రదానోత్సవానికి హాజరై.. పురస్కారం అందుకోవడం కోసం ఆయనకు బెయిల్ మంజూరు చేశారు.

## నేడే భారతీయ కిసాన్ సాంగ్ రైతు మహాసభ



**అక్షరవిజేత,గాంధారి:** కామారెడ్డి జిల్లా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన మహాసభకు సుమారుగా 25000 మంది రైతులు స్వచ్ఛందంగ పాల్గొంటున్నారని మరియు వారికి బోజన సౌకర్యాలు ఏర్పాటు చేశామని దీనికి గానూ గాంధారి మండలం నుండి 7000 మంది రైతులు పాల్గొంటారని భారతీయ కిసాన్ సంఘ్ మండల సోషల్ మీడియా కన్వీనర్ అర్ల రాజు తెలిపినారు మరియు రైతుల వ్యవసాయ పనులకు బందు కు పిలుపునిస్తూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.

## ఝూన్సీరెడ్డి కోలుకోవాలని 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు




**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారం రోడ్డు లోని భద్రకాళి దేవాలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు. పట్టణంలో ఝూన్సీ రెడ్డి కోలుకోవాలని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసారు.గురువారం కాసం షాపింగ్ మాల్ నిర్వాహకులు వేసిన స్టేజి ఒక్కసారిగా కూలడంతో, ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి కాలుకు ప్యాక్చర్ అయి హైదరాబా దులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు త్వరగా కోలుకోవాలని, ప్రజాసేవలోకి రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మాపురం రోడ్డులోని భద్రకాళి ఆలయం లో 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝూన్సీ రెడ్డి ప్రమాదవశాత్తు కాలుకు ప్యాక్చర్ కావడంతో హైదరాబాదులో చికిత్స పొందుతుందని, ఝూన్సీ రెడ్డి త్వరలో కోలుకొని ప్రజాసేవలో పాల్గొనాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య,వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, నాయకులు కందాడి అచ్చిరెడ్డి, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్,దొంగరి శంకర్,చిదిరాల రవి జిలుకర సురేందర్,జంజిరాల మనోహర్,ముద్దసాని సురేష్, జలగం వెంకన్న,గుంజి నరసింహులు, వెలుగు మహేశ్వరి, అనిత, రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన రేట్లపై ఆనందం వ్యక్తపరచిన హమాలీలు




**అక్షర విజేత నర్సంపేట/** నర్సంపేట పట్టణం శు క్రవారం రోజున సివిల్ సప్లయ్ గోదాము ప్రాంగణంలో హమాలీలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి రేట్లు పెంచే అనవాయతీ ఉండగా గత ప్రభుత్వం రేట్ల అగ్రిమెంటు అయిపోయిన తర్వాత ఒక సంవత్సరం అమలు చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం అగ్రిమెంట్ డిసెంబర్ 2023 తో ముగిసింది అయిపోయినప్పటి నుండి రాష్ట్ర కమిటీ ద్వారా ధర్నాలు చేసి పోరాటాలు చేసిన కూడా 9 నెలల వరకు రేట్లు పెంచకుండా కాలయాపన చేయడం జరిగింది.సమ్మె నోటీసు సెప్టెంబర్ 15 2024 నుండి సమ్మె చేస్తామని చెప్పడంతో అయినా స్పందన లేకపోవడం సెప్టెంబర్ 10 2024 రోజున కూర్చోవడం మాట్లాడడం జరిగింది కానీ సమస్య పరిష్కారం కాలేదు అక్టోబర్ 3 సివిల్ సప్లై కమిషనర్ ఆధ్వర్యంలో జేఏసీ ద్వారా రేట్ల ఒప్పందం చేసుకోవడం ఇట్టి రేట్లు జనవరి 01-2024 అమలులో ఉంటాయని అదేవిధంగా ఒక క్వింటానికి ఎగుమతి దిగుమతిగా 29 బోనస్ 7,500/-అమలు చేయగా స్వీట్ బాక్స్ నిమిత్తం 900/- బట్టలు కుట్టు కూలీ 1600/- ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని 350 కిలోల బేలు 200 రూపాయలు రేట్లు పెంచినట్లుగా ప్రకటించడం జరిగింది. ఇట్టి రేట్ల పెంచినందుకు ఆనందం వ్యక్తపరచినారు ఈ కార్యక్రమంలో కే. నర్సింగం, ఎం. మహేందర్, కే.మల్లయ్య, జి. కుమారస్వామి, బి. కిషోర్, టి. కుమార్ తదితరులు పాల్గొన్నారు

# 68వ ఎస్ జి ఎఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ రెజ్లింగ్ క్రీడ ఛాంపియన్ షిప్



**అక్షర విజేత నారాయణపేట /దన్వాడ** ధన్వాడ గ్రామంలో 68వ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ క్రీడ లో 14సంవత్సరాలు 17సంవత్సరాలు 19సంవత్సరాల లోపు విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు కార్యక్రమంలో మాట్లాడుతూ నారాయణపేట జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో అన్ని క్రీడాంసంలలో కూడా అభివృద్ధి పరచుటకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాననితెలిపారు. గతంలో ధన్వాడ నుండి రెజ్లింగ్ క్రీడాంశంలో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించారని తెలిపారు. అందుకే ధన్వాడ గ్రామంలో రెజ్లింగ్ హాల్ నిర్మాణం చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రియాజుద్దీన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణలోని పది జిల్లాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు మరియు 20 మంది కోచ్ మేనేజర్ లు హాజరయ్యారు.

ఈ టోర్నమెంట్ కు దానయ్య, సంగ్రామ్ నాయక్, పరిశీలకులుగా మరియు హనుమకొండ డి వై ఎస్ ఓ అశోక్ గారు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి, నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి , కే జి ఎఫ్ సెక్రెటరీ నరసింహులు , వేమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వెంకటప్ప , జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య బాలరాజు , వెంకటేష్, సాయినాథ్ రామకృష్ణారెడ్డి రాజశేఖర్, అనంతసేన, మీనా కుమారి,పర్వీన్ బేగం, తిరుమలేష్ పాల్గొన్నారు.

# ఏమల్యే అరేకెపుడి గాంధీ చొరవతో మంజీర పైప్ లైన్ రోడ్ కి మహర్దశ



**అక్షర విజేత శేరిలింగంపల్లి** గతంలో హఫీజ్ పేట్ డివిజన్ మంజీర నీటి పైప్ లైన్ సమస్య 30 సంవత్సరాల నుండి తీరని పనులను ప్రభుత్వం తో మాట్లాడి సుమారుగా 40 కోట్లు మంజూరు చేయించిఎటువంటి పక్షపాతం లేకుండా, అసౌకర్యం కలుగకుండా పైప్ లైన్ పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకి అందించినటు వంటి ఘనత ఒక్క శేరిలింగంపల్లి

ఎమ్మెల్యే ఆరేకెపూడి గాంధీ అనే చెప్పుకోవాలి మంజీర పైప్ లైన్ మరమత్తులో విషయంలో రోడ్ కు ఇరువైపులా ఏర్పడ్డ గుంతల వల్ల ఇటు స్థానిక ప్రజలు , ప్రయాణికులు ఇబ్బందులు పడ్తున్న నేపథ్యంలో ప్రభుత్వానితో చర్చించి రోడ్ మరమత్తులు పనులకు గాను సుమారు

3.98 కోట్లు మంజూరు చేయించడం జరిగిందిత్వరలో రోడ్ మరమ్మతుల కోసం శంకుస్థాపన చేయనున్నారు ఈరోజు స్థానిక నాయకులు , కాలని వాసులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాలు పర్యవేక్షించడం జరిగింది

అభివృద్ధి కార్యక్రమాలలో హఫీజ్ పేట్ కి మొదటి ప్రాధాన్యత ఇచ్చే ఎమ్మెల్యే అరేకేపూడి గాంధీ కి ధన్యవాదాలు తెలుపుకుంటుభవిష్యత్తులో

రోడ్లు కానీ, UGD పనులు కానీ, వీధిలైట్లు ఇలా ఏ ఇతర సమస్యలు ఉన్న మా దృష్టికి కి తీస్కొని రావాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్న హఫీజ్ పేట్ డివిజన్ పట్ల తమదైన చొరవ చూపిస్తున్న ఎమ్మెల్యే కి బాలిన్ గౌతమ్ గౌడ్ అభినందనలు తెలిపారు

## డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ అమీద్ పటేల్



**అక్షరవిజేత శేరిలింగంపల్లి, .** మాదాపూర్ డివిజన్, గోకుల్ ప్లాట్స్, వెంకటరమణ కాలనీలో గల డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో, దాతలు సహాయసహకారంతో, ప్రభుత్వం పాఠశాల పేద విద్యార్థులు కొరకు కొనుగోలు చేసిన నూతన స్కూల్ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు.

ఈ సందర్బంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ పేద పిల్లలు కోసం ఎంతో సేవా చేస్తూ ఉందని అన్నారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలు శ్రీమతి సీహెచ్ అరుణ గత కొన్ని సంవత్సరాలనుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, సామాజిక సృహతో, బాధ్యతతో ఎనలేని కృషి చేస్తూ ఉన్నారని కొనియాడారు. డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకరాలైన శ్రీమతి సీహెచ్ అరుణ నిర్మాణం దశలో ఉన్న భవనాలు దగ్గర ఉన్న వీధిలైట్లతో చదువుకునే పేద పిల్లలు, పూరి గుడిసెలలో చదువుకోలేని పేద పిల్లలను గుర్చి తెలుసుకొని, వారి తల్లిదండ్రులను ఒప్పించి, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, తన సొంత భవనంలో ఉదయం పూట వారికీ అల్పాహారం పెట్టించటం, మధ్యాహ్నం వారికీ భోజనం పెట్టించటం, సొంతంగా ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసి, పాఠశాలలకు పంపించటం, తిరిగి వారికీ సాయంత్రం పూట తన సొంత భవనంలో చదువుకున్న, చదువుకుంటున్న గ్రాడ్యుయేట్స్ విద్యార్థులచే, సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్ లను వాలంటీర్స్ గా తీసుకోని పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పించటం లాంటి మహొన్నత సేవా చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అరుణ కుటుంబంలో ఉన్నత విద్యను అభ్యసించిన పెద్ద కొడుకు, కుమారుడు ఉన్నతమైన కార్పొరేట్ హాస్పిటల్ లో డాక్టర్స్ గా విధులు నిర్వహిస్తుండగా, రెండవ కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా మంచి ఉద్యోగం చేస్తూ ఉన్నారని, అటువంటి ఉన్నత చదువులు చదివిన కుటుంబం ఇలా సామాజిక సేవా కార్యక్రమాలు చెయ్యటం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు. నేడు ఉన్న ప్రయివేట్ స్కూళ్ల విద్యార్థులకు సమానంగా, ధీటుగా పేద విద్యార్థులను తీర్చిదిద్దటం చాలా గొప్ప విషయంమని కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. ఈ సందర్బంగా డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీకు చెందిన పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో ముమ్మలనేని రాజశేఖర్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్, లయన్స్ క్లబ్ సురేష్, లయన్స్ దేవేందర్ రెడ్డి, ఉదయ్, డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సభ్యులు, గోకుల్ ప్లాట్స్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## వేట వెంకటేశ్వర స్వామి ఆలయం సందర్శించనున్న ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య

**అక్షరవిజేత, గార్ల :** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో శనివారం 10:30 నిమిషాలకు శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి రానున్నారు అనంతరం వెంకటేశ్వర స్వామి వారిని అదేవిధంగా దుర్గాదేవి మండపం వద్దకు చేరుకొని పూజలు చేయనున్నారు ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.



# బాలికలపై జనగామ యువకులు అత్యాచారం

**అక్షరవిజేత,రఘునాథపల్లి :** ఇద్దరు బాలికలపై జనగామకు చెందిన ఐదుగురు యువకులు అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హాస్టల్? నుంచి పారిపోయి వచ్చిన బాలికలకు ఆశ్రయం కల్పిస్తామని చెప్పి ఈ దారుణానికి ఒడిగట్టారు. సైదాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జనగామలోని దేవరుప్పుల మండలానికి చెందిన 14 ఏళ్ల బాలిక, మల్కాజిగిరికి చెందిన పదిహేనేళ్ల బాలిక కొన్ని నెలలుగా సైదాబాద్? ఐఎస్? సదన్? డివిజన్? పరిధిలో ఓ ప్రైవేటు పునరావాస కేంద్రంలో కొన్ని నెలలుగా ఉంటున్నారు.వీరిద్దరికి ఆ ఆశ్రమంలో ఉండటం ఇష్టంలేక అక్కడి నుంచి పారిపోవాలని నిర్ణయించుకున్నారు. సెప్టెంబర్? 24న కిటికీ నుంచి దూకి బయటికి వెళ్లిపోయారు. దీంతో ఆశ్రమ నిర్వాహకులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆశ్రమం నుంచి పారిపోయిన బాలికలు అదే రోజు రాత్రి 8 గంటలకు జనగామ బస్టాండ్?కు చేరుకున్నారు. దేవరుప్పులకు చెందిన బాలిక బస్టాండ్ సమీపాన పాన్?షాప్? నడుపుతున్న పాముకుంట్ల సాయిదీప్ ఫోన్? నుంచి తనకు పరిచయస్థుడైన నాగరాజుకు ఫోన్ చేసింది.వెంటనే నాగరాజు ఆమెను తీసుకుని ఓ రూముకు వెళ్లిపోయి అత్యాచారానికి పాల్పడ్డాడు. మల్కాజిగిరికి చెందిన మరో బాలిక అక్కడే ఉండగా సాయిదీప్ -పక్కనే ఉన్న బేకరీకి తీసుకెళ్లాడు. బేకరీ నిర్వాహకుడు రాజుతో కలిసి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మరుసటి రోజు ఉదయం ఇద్దరు బాలికలను నాగరాజు, సాయిదీప్?, రాజుతో పాటు వారి స్నేహితులు అఖిల్, రోహిత్? హైదరాబాద్ తీసుకెళ్తామని కారులో ఎక్కించుకున్నారు. ఆ తరువాత కారులో వేర్వేరు ప్రాంతాల్లో తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి జనగామ బస్టాండ్ దగ్గరే వదిలేశారు. అప్పటికే అమ్మాయిల కోసం గాలిస్తున్న సైదాబాద్? పోలీసులు జనగామ బస్టాండ్?లో వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. తిరిగి పునరావాస కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ భరోసా కేంద్రం నిపుణులు బాలికలను విచారించగా తమపై ఐదుగురు యువకులు లైంగిక దాడి చేసి విషయం తెలిపారు. హైదాబాద్ పోలీసులు ఐదుగురు యువకులపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపురం మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో జాటోతు లలిత రమేష్ కి మన రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంర్ఫ్ నుండి అక్షరాల 13500వేల రూపాయలు చెక్కు అందించడం జరిగింది . ఇట్టి చెక్కులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు నర్సంపేట వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ నరసింహ నాయక్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రూపాయి ఖర్చు లేకుండా ఇంటికొచ్చి ఇవ్వడం మాకెంతో ఆనందంగా ఉంది అని చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు ఇంటికి వచ్చి చెక్కులు పంపిణీ చేయడం మాకెంతో ఆనందాన్ని కలిగించిందని కృతజ్ఞతలు తెలియజేశారు కొత్తూరు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కొత్తూరు ప్రజల కోసం పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ అజ్మీర రాజు నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాంచారి కుమారస్వామి కందుల సాంబయ్య కసుబాద సాంబయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీసీ రోడ్లను శంకుస్థాపన చేసిన అత్తాపూర్ కార్పొరేటర్

## -అత్తాపూర్ డివిజన్ అభివృద్ధి పనులే మా లక్ష్యం కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్



**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్రనగర్ పరిధి అత్తాపూర్ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ అభివృద్ధి లక్ష్యంగా సిరిమల్లె నగర్ ప్రధాన రహదారి సిసి రోడ్డు5 ఐదు లక్షల రూపాయల వ్యయంతో మరియు జలాల్ బాబా నగర్ లో 11 లక్షల రూపాయ వ్యయంతో సిసి రోడ్ పనులను ప్రారంభించడం జరిగింది కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ అత్తాపూర్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో జిహెచ్ఎంసి ఆయా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిరంతరం కృషి చేస్తున్నానని ఇంకేమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే దశలవారీగా అధికారులతో చర్చించి పనులు పూర్తి చేయిస్తానని బస్తీ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ యొక్క సిసి రోడ్డు పనులు ఎటువంటి నాణ్యత లోపం లేకుండా చూడాలని ఇటు కాంట్రాక్టర్కు అటు అధికారులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ నరసింహమూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు బిజెపి నాయకులు బీటుకూరి సిద్దేశ్వర్ ఎల్ వెంకటేష్ బస్తీల ప్రజలు పాల్గొన్నారు.

# నిత్యవసరాల వస్తువుల ధరలపై నియంత్రణేది

**-పెరుగుతున్న ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలి**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** రాష్ట్రంలో నిత్యవసర వస్తువులు ధరలు పై పైకి వెళితే ధరలు పెరుగుదలపై నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈమధ్య భారీ వర్షాల వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఇది అదునుగా భావించి మధ్య దళారులు, వ్యాపారస్తులు కృత్తిమ కొరత సృష్టించి నిత్యవసర సర్కులైన బియ్యం, కందిపప్పు, ఉల్లిగడ్డ, ఏల్లిగడ్డ, పెసరపప్పు ,నూనె ,అల్లం , కూరగాయలు, తదితర వస్తువులను గోడౌన్ లో తరలించి కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై రాష్ట్ర రెవెన్యూ, సివిల్ సప్లై, పౌరసరఫరా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు. దసరా దీపావళి పండుగలు వస్తున్నందున చౌక దుకాణాలు ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని వారు ప్రభుత్వాలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంద్యాల రాంరెడ్డి, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, పెన్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొమ్ముల రేషన్ డీలర్ పై అధికారుల విచారణ



**అక్షర విజేత :జడ్చర్ల :** మిడ్జిల్ మండల పరిధిలోని వెలుగోముల గ్రామంలో శుక్రవారం రేషన్ డీలర్ అక్రమాలపై గ్రామస్తుల ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు ఆర్ ఐ అంభిక రెవిన్యూ సిబ్బంది కృష్ణయ్య విచారణ చేపట్టారు గ్రామస్తులు ముకుమ్మడిగా రేషన్ షాపును డీలర్ ఇంటి నుంచి మార్చాలని విచారణ చేపట్టిన అధికారులకు మొరపెట్టుకున్నారు రేషన్ డీలర్ సమయపాలన పాటించడని ప్రజలకు అందుబాటులో ఉండడని ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అధికారులకు తెలిపారు రేషన్ డీలర్ తక్షణమే షాపును ఇంటి నుండి మార్చాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిర్ర బాల్రెడ్డి ఎండి బాబా మట్ట బాలరాజ్ గౌడ్ చిర్ర లక్ష్మారెడ్డి చీమిడి కృష్ణయ్య రాజేందర్ రెడ్డి చీమిడి రాములు రవీందర్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 2005-06 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** పైడిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 సంవత్సరం విద్యార్థులు 18 సంవత్సరాల తరువాత మళ్ళీ కోరుట్ల లొ కావేరి గార్డెన్ లో ఒక్క దగ్గర చేరి వారి గత స్మృతులను నెమరువేసుకున్నారు పాఠశాలలో చేసిన అల్లరి పనులను వారి యొక్క జ్ఞాపకాలు, పాఠశాల యొక్క స్థితి గతులను గుర్తు చేసుకుంటూ అనందంగా గడిపారు ఇరవై రెండు సంవత్సరాల నుండి ఎక్కడెక్కడ ఉండి మళ్ళీ మాదాపూర్, జోగన్ పల్లి సర్వరాజ్ పూర్ మరియు పైడిమడుగు గ్రామాల సోదరులందరు వారియొక్క మరుపురాని సన్నివేశాలను వారి పాఠశాల విద్యాభ్యాశాన్ని గుర్తు చేసుకొన్నారు మరియు ఉన్నత స్థాయిలో ఉన్న వారియొక్క మిత్రులను ఘనంగా సన్మానించుకున్నారు.

# కృష్ణా నదిలో తండ్రి అస్తికలు నిమజ్జనం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన తండ్రి దివంగత నలమాద పురుషోత్తం రెడ్డి అస్తికలను శుక్రవారం కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవలనే దివంగతులైన విషయం విదితమే.

తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం మట్టపల్లి లోని అత్యంత పురాతనమైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం సన్నిధి గుండా ప్రవహిస్తున్న కృష్ణా నది సంగమంలోఅపరాండం వేళా శాస్త్ర యుక్తంగా నిమజ్జనం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట ఆయన సోదరులు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com